తాగుబోతుకు కాలేయం దెబ్బతిన్నదని తాగుడువలనా లేక మితిమీరి తాగడంవల్ల కలిగే పోషకాహార లోపం వల్లనా అనే విషయం లో బాలా కాంగా ఉన్న నిజాదాన్ని శాస్త్ర పరిశోధకులు ఎత్తిచూపుతున్నారు

బాలా కాటంపాటు తాగడంవల్ల వ్యక్తి తగినంత ఆహారం తీసుకున్నా దెబ్బతింటున్నదని ఇప్పుడు రూఢి అయినదని న్యూయార్క్‌కు చెందిన సుప్రసిద్ధవైద్యశాస్త్ర ప్రొఫెసర్ డాక్టర్ బ్యాన్లస్ లీబర్ తెలపుతున్నారు.

మితిమీరిన తాగుడు అనే వ్యాధికి లోనైన వ్యక్తికి పోషకాహారం ప్రాధాన్యం తక్కువని చెప్పడం తమ ఉద్దేశం కాదనీ, కాలేయంతో సహా సర్వాంగాలు సవ్యంగా పనిచేయడానికి పోషకాహారం అవశ్యకమనీ, తాగుడు సమస్యపై పరిశోధన జరుపుతున్న సంస్థ పత్రికలో ప్రచురితమైన వ్యాసంలో ఆయన పేర్కొన్నారు

తాగుడువల్ల కలిగే హాని నుండి దేహంలోని ఏ ఒక్క అవయవం తప్పులో బాలదనీ కాలేయానికి వచ్చే వ్యాధి వ్యక్తిని అకస్మాత్తు చేసి శీఘ్రమరణానికి దారితీసుందని ఆయన వివరించారు

హైదరాబాద్ జిల్లాలో వర్షాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 11

హైదరాబాద్ జిల్లా అంతటా ఈవారం వర్షాలు కురిశాయి గత ఆది మంగళ వారాలలో కురిసిన వర్షాలవల్ల లోతట్టు కుంటలకు వివిధ జలాశయాలకు నీరు వచ్చింది. పశువులకు మంచినీటి కొరత తీరినది.

ఉస్మానియా విశ్వవిద్యాలయం

ఎమ్. ఎస్ సి. ప్రవేశ పరీక్షా ఫలితాలు

Hyderabad-7, A.P.
D. 11th September, '74.

The following is the provisional list of roll numbers of candidates selected for admission to M.Sc (Previous) in the subject (s) notified. Candidates who have been selected in more than one subject should give in writing the subject chosen by them at the time of verification of their original certificates. The option thus given is final and no further change will be permitted. The vacancies, if any arising cut of this list as a result of some of the candidates not joining a specific course will be filled by candidates in order of merit under each category and notified in a second list on 23rd September, 1974. The allotment of the selected candidates to the various Colleges/Post Graduates Centres will be done on the basis of merit cum preference indicated in the candidate's application form.

Verification of original certificates will be done from September 13th to 18th (excluding Sunday, September 15th) between 10-30 a.m and 1-30 P.M. The selected students should bring all the certificates (Marks Memos, Local Candidates Certificate, Provisional Certificate Certificate regarding the medium other than English, in which the candidate had studied in B.Sc. Transfer Certificate and S.C/S.T Certificate) in original for verification. Candidates should take admission slips and afterwards pay the prescribed fees. They should report on or before 18th September, 1974 and submit the challan in the Office of the Principal, University College of Science, Osmania University on or before 4 P.M. on Friday the 20th September, '74 failing which they forfeit their admission.

The fees for all subjects other than Mathematics is Rs. 169-25p. and the fees for Mathematics is Rs. 139-25p.

Sd/-
PRINCIPAL,
UNIVERSITY COLLEGE OF SCIENCE

Roll Numbers in order of Merits

GEOLOGY

3852, 3853, 3551 3876 3856 3866 3848 3575, 3526, 3530, 3560, 3858, 3867, 3542, 3849, 3872, 3574, 3517, 3535, 3869, 3578, 3561, 3853, 3576, 3865, 3857, 3525, 3851 3850. Scheduled Caste: 3522.

MATHEMATICS, APPLIED MATHEMATICS AND STATISTICS:

2340, 2149, 1541, 2189, 1684, 2362, M10, 1581, 2373, 2159, 1592, 1616, 1624, 1683, 1550, 1596, M31, 2162, 1545 1549, 2350, 1633, 2177, 1559, 2364, M2, 2230, 2352, 1566, 1577, 1622, 2168, 1704, 1673, 1632, 2288, 2260, 2363, 1615, 1657, 1597, 1580, M6, 2164, 1638, 2343, M16, 1713, 2140, 2160, 3958, 1605, 1614, 1658, 2265, 2296, M21, 2324, 1700, 1656, 2351, 1513, 1705, 1702, 1594, M7, M11, 2105, 2315, M25, 1623, 1611, 2355, 2165, 2148, 2166, 1701, M23, 1600, 3968, 1576, 1641, 3783, 1686, 2238, 2261, 2368, 2344, 1556, 2222 M33, 3876, 1539, 2226, M9, 1578, 1640, 1585, 1522, 1507, 2349, 2196, 1630, 1601, 1574, 1650, 1669, 2263, 1561, 2329, 2356, 2271, 2248, M5, 1551, 1555, 1685, M12, 2268, 1604, 2262, 2272, 1642, 1647, 1583, 1535, 1524, 2348, 1570, 1546, 2273, 1676, 2151, 2102, 2181, 2365, 1687, 2096, 1564, 2256, 1682, 2369, 1508, 1626, 1653, 1675, 1667, 1629, 1537, 1608, 1567, 2367, 2184, 1575, 2320, 2155, 2372, 2390, M26, 2267, 2172, 2298, M20, M17, M1, M27, M22, M19, M3, M4, M15, 2366, 1610, 1526, 2292, 1607, 1631, 1552, 2327, 2095, 1643, 1560, 1510, 1681, 2134, 1529, 1505 1672

SCHEDULED CASTE:
1525, 2375, 2330, 2374, 2377, 2378.

PHYSICS AND APPLIED ELECTRONICS:

3704, 1566, 1447, 1477, 1653, 1596 1623, 3599, 3781, 1377, 1581, 1389, 1577, 1580, 1609, 1700, 3750, 1365, 1450, 1494, 1549, 1587, 1418, 1445, 1657, 1676, 1489, 1683, 3749, 1559, 1686, 3655, 3641, 1578, 1614, 3610, 1632, 1410, 1574 1434, 3620, 3681, 3805, 1468, 1558, 1641, 3674, 1355, 1383, 1701, 3788, 1460, 1476, 1426, 1564, 1622, 1482, 1592, 1483, 1572, 1713, 3680, 3836 1357, 1420, 1582, 3682, 1394, 1656, 1702, 3692, 3968, 3976, 1601, 1616, 1624, 3611, 1639, 3608, 3759, 3779, 1449, 1633, 3712, 3799, 1362, 1585, 1684, 3668, 3819, 1415, 1669, 1681, 1552, 1461.

SCHEDULED CASTE AND SCHEDULED TRIBE:

3693, 1411, 1629 3768, 1619, 3597, 3626, 3648, 3941, 3588, 1371 1387, 1594, 1382, 3844, 1473.

M.Sc (Tech) GEOPHYSICS:

Open Category: 4035, 4009, 4011, 4033, 4019, 4032, 3925, 3927, 4020

Local Category: 1581, 1596, 1566, 1683, 1577, 1580, 1559, 1684, 1653, 1686, 1578, 1656, 1702, 1574.
Sche. Tribe 1594.

BOTANY

341, 1803, 1841, 2644, 1835, 297, 332, 56, 13, 90, 506, 2851, 281, 1866, 219, 1802, 142, 179, 2488, 2058, 463, 371, 1805, 1938, 2563, 244, 2861, 170, 387, 254, 503, 363, 2426, 2885, 348, 2874, 492, 2840, 2637, 190, 2026, 2958, 2500, 1720, 162, 1750, 25, 2458, 323, 278, 88, 311, 242, 433

S.C and S.T 2477 2803 3882, 143, 454, 80, 1741, 2385, 2668, 397, 2059, 313.

ZOOLOGY

696, 2060, 56, 90, 1814, 156, 1839, 553, 179, 1789, 3953, 2004, 609, 681, 3491, 3323, 572, 1805 3444, 535, 707, 1874, 552, 3072, 13, 1738, 2058, 611, 3076, 575, 1871, 3423, 653, 706, 564, 170, 3503, 1930, 3075, 81, 588, 77, 1937, 190, 3043, 1898, 1891, 613, 1875, 1880, 53, 1750, 3307, 92.

S.C and S.T.: 1720, 3882, 3902, 143, 3462, 1920, 623 80, 2007, 632, 3442, 2059.

CHEMISTRY AND BIOCHEMISTRY

880, 958, 1489, 341, 704, 1138, 1358, 696, 1244, 471, 13, 698, 1577, 764, 506, 945, 1418, 3021, 214, 1259, 463, 66, 1001, 1102, 348, 1190, 572, 859, 1125, 281, 742, 852, 1013, 1298, 553, 839, 1477, 981, 681, 929, 1127, 1410, 702, 962, 1487, 3883, 1033, 1476, 1094, 1354, 1541, 1549, 485, 807, 820, 1092, 1450, 190, 387, 1160, 1179, 1580, 1581, 88 542, 798, 1111, 1502, 186, 222, 318, 390, 625, 332, 735, 1161, 327, 138 374, 499, 613, 1404, 1551, 1592, 3904, 1196, 565, 242, 507, 1302, 274.

S.C and ST: 244, 454, 790, 3882, 1243, 143, 475, 903, 1411, 3902, 3907, 584, 623, 1152, 80, 1387, 1594, 1440, 1184, 632.

GENETICS:

13, 463, 348, 704, 69, 553, 332, 681, 66, 190, 219, 88, 56, 179, 327 535, 92, 142, 588, 622

S.C. and S.T. 475, 313.

MICROBIOLOGY:

696, 341, 13, 463, 179. Sche Caste: 143.

BIOLOGICAL SCIENCES (Ladv candidates would be allotted to A. K. Navajeevan Women's College): 56, 90, 132, 13, 1805, 2058, 1841, 156, 170, 1814, 190, 1874 1835, 1738, 1720, 1730, 1750, 77, 2026, 1875.

S.C and S.T: 143, 1905, 1723, 2059

శ్రీకాకుళం వద్ద రసాయన పరిశ్రమ స్థాపనకు ఒప్పందం

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (ప్రెటిఐ)

రాష్ట్రంలో సముద్ర తీరం పొడవునా సముద్ర జలాల నుంచి రసాయనాలు తయారుచేసే పరిశ్రమలకు కేంద్రంగా శ్రీకాకుళం జిల్లాలోని కాకినాడ పట్టణ రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ మరో పెద్దనేటు పెట్టుబడారు సంయుక్త అధ్వర్యంలో ఒకకోటి రూపాయల పెట్టుబడితో ఒక బృహత్ పరిశ్రమను స్థాపించడానికి నేడు సంతకాలు జరిగాయి.

ఈ పరిశ్రమ 1976 జూన్, జూలై నాటికి ఉత్పత్తి ప్రారంభమవుతుంది.

అడుగాతన రసాయన పరిశ్రమలు, పస్తార్లు, ఎరువులు, ఔషధాలు, రబ్బర్, కాగితం పరిశ్రమలకు అవసరమయినవి ఇవి. వాటి అనుబంధ ఉత్పత్తులు ఇక్కడి తయారు చేస్తారు

దేశంలోని అతి పెద్ద పరిశ్రమలలో ఇది ఒకటి కాగల్గుతుందని అధికారులు చెప్పారు

సముద్రయానశాసనాలలో మార్పుల ఆవశ్యకత

కామన్‌వెల్త్ పార్లమెంటరీసంఘ సమావేశంలో భారత ప్రతినిధి సూచన

కాలంబో సెప్టెంబర్ 11 (పి టి ఐ)

కామన్‌వెల్త్‌లోని 15 రాజ్యాల శాసన సభలకు ప్రాతినిధ్యం వహించే పరి ముంది ప్రతినిధులు సముద్ర శాసనాలను ఆధునికం చేయాలనే విషయంలో ఏకాభిప్రాయానికి వచ్చారు.

కామన్‌వెల్త్ పార్లమెంటరీ సంఘం వార్షిక సమావేశంలో ఈ అంశం చర్చకు వచ్చింది సముద్రం అందరి సొత్తనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించేవారు, సముద్రాలపై అధికారాలు ఉండాలనే వారి మధ్య సముద్రశాసనం ఎంతవరకు మార్చాలనే విషయమై భిన్నాభిప్రాయాలు కనవచ్చాయి

సముద్ర శాసనాలపై మూడు గంటల సేపు జరిగిన చర్చలో భారతదేశపు పరాన పక్ష అయిన తమళనాడు ప్రధాన సభ రిపూటి స్పీకర్ ఎస్. గణపతి పెరిగిన వర్షాలకు సమ్యతమయ్యే కొన్ని సూచనలు దేశాలు కామన్‌వెల్త్ పార్లమెంటరీ సంఘం పార్లమెంటరీ తరహా ప్రభుత్వంలో విశ్వాస సంకల్ప ప్రశ్నాస్త్రమిక దేశాల కూటమి కావున సముద్ర శాసనాలను హేతుబద్ధంగా సంస్కరించడానికి లోపాలను ఒక్క రాజ్యసమితి ఎంతగాకృషిచేస్తున్నా సముద్ర శాసనాల సంస్కరణ జటిలంగా మారుతున్నదని ఆయన కోరారు.

బిజిష్ ప్రతినిధివర్గ నాయకుడైన లార్డు షిప్పర్డు చర్చను ప్రారంభిస్తూ నౌకాయానంలో అభివృద్ధిని సాధించిన దేశంగా బిటన్ నౌకాయానం విమానయానం స్వేచ్ఛగా జరుగాలని కోరారు సముద్రంలోని మానవనిర్మిత సంపదలను గరిష్ఠస్థాయిలో వినియోగించుకొనడానికి అంతర్జాతీయంగా సమష్టి కృషిజరుగాలని ప్రపంచపు అన్ని దేశాలకు సమంగా పరిమితులు అందాలని కోరారు.

సముద్ర శాసనాల సవరణపై ఒక అంగీకారం కుదరడానికి దానిని సాధించాలనే సంకల్పం ప్రధానమని, ప్రపంచ ఉద్రిక్తతలను సముద్రాలకు కూడా విస్తరింపచేయరాదని. ఆయన కోరారు.

స్పెషల్ కేడర్ డిప్యూటి రిజిస్ట్రార్ ప్రమోషన్లు ఆపాలని విజ్ఞాపన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 11

ఆరుసూత్రాల పథకం కింద సర్వీసుల క్రమబద్ధీకరణ స్థానికీకరణ చేయడంపై ప్రభుత్వం ఒక నిర్ణయం గైకొనే వరకు సహకారశాఖ డిప్యూటి రిజిస్ట్రార్‌లను స్పెషల్ కేడర్ డిప్యూటి రిజిస్ట్రారుగా ప్రమోట్ చేయడంపై నిర్ణయం వాయిదా వేయాలని తెలంగాణా సహకారశాఖ ఉద్యోగుల కేంద్ర ఫోరమ్ అభిప్రాయపడినది. ఇప్పుడు తలపెట్టిన ప్రమోషన్ల పథకం ప్రకారం తెలంగాణా ప్రాంతం వారికి ప్రమోషన్ లభించే అవకాశం లేనందువల్ల ఇదిబూటా అవసరమని ఫోరమ్ అధ్యక్షులు శ్రీ ఎ.వి. తిరుమలరావు అన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడినప్పటినుండి తెలంగాణా ఉద్యోగులకు, ముఖ్యంగా ప్రమోషన్ల విషయంలో అన్యాయం జరుగుతున్నదని ఆయన వివరించి చెప్పారు

ఫోరమ్ ప్రతినిధులు అక్టోబర్ మొదటి వారంలో సమావేశమౌదారని ఆ యన చెప్పారు.

తెలంగాణా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీ రామకృష్ణారెడ్డి కూడా పత్రికా గోష్ఠికి హాజరైనారు.

ఈయేడు 20 జూనియర్ కాలేజీల ఏర్పాటు

ఇంటర్మీడియెట్‌ను వృత్తిపరమైన కోర్సుగా మారుస్తున్నట్టు విద్యామంత్రి వెల్లడి

విజయవాడ, సెప్టెంబరు 11 (పి.టి.ఐ)

ఈ సంవత్సరం రాష్ట్రంలో 20 జూనియర్ కాలేజీలను ఏర్పాటు చేయబోతున్నట్టు విద్యామంత్రి శ్రీమంచర్ల వి.కృష్ణరావు ఇక్కడ తెలిపారు. ఇందులో పది ప్రైవేట్ యాజమాన్యంలోను, పది ప్రభుత్వ యాజమాన్యంలోను వెలకొల్పుతారు.

ఈ విషయాన్ని విద్యామంత్రి కారదా విద్యాసమితి వారి కొత్త జూనియర్ కాలేజీకి ప్రారంభోత్సవం చేసూ చెప్పారు. బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు, తక్షువ మార్కులు పొందిన వారికి ప్రోత్సాహమిస్తున్నందుకు ఈ సమితి వారిని మంత్రి ప్రశంసించారు. ఉపాధ్యాయ వర్గం నిష్ఠ విద్యా ప్రమాణాలు పెంచడానికి యత్నించాలని ఆయన సూచించారు

ఇంటర్మీడియెట్ కోర్సును మూడేళ్ళ కోర్సుగా మార్చి మొదటిసంవత్సరం పాఠ్యాంశాలను పెద్ద రాదనే, మూడవ సంవత్సరం వృత్తిపరమైన విద్య చేర్చాలని కోరుతున్నట్టు మంత్రి వెల్లడించారు.

పట్టణంలోని మాంటెసరి కాలేజికి జర్నలిజం కోర్సు ప్రారంభించడానికి అనుమతి ఇచ్చినట్టు మంత్రి చెప్పారు.

అరకంలో సమితి అధ్యక్షుడు శ్రీ కె రంగారావు మంత్రికి స్వాగతం చెప్పారు

సుప్రీమ్ కోర్టుకు ఆంధ్రా యూనివర్సిటి ప్రొఫెసర్ అపీల్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11 (పి.టి.ఐ)

ఉద్యోగం నుండి తనను తొలగిస్తూ ఆంధ్రా యూనివర్సిటి సిండికేట్ గైకొన్న తీర్మానక్రమబద్ధమైనదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చెప్పిన తీర్పుపై అపీల్ చేసుకోవడానికి ఆంధ్ర పాఠశాలకి ప్రొఫెసర్ డాక్టర్ సుబ్బారెడ్డికి సుప్రీమ్ కోర్టు అనుమతి లభించింది.

కారణాలు తెలపకుండా తనను తొలగించారనీ, దానికి సిండికేట్ తీర్మానం కారణం అనీ దరఖాస్తుదారుడు వాదిస్తున్నారు.

భారతీయ జనసంఘ బహిరంగసభ

12-9-1974వ తేదీ సాయంత్రం 6-30 గంటలకు హైదరాబాదు, నారాయణగూడ కేశవమెమోరియల్ హైస్కూల్ ఆవరణలో అఖిలభారత జనసంఘ్ ఉపాధ్యక్షులు రాజమాత విజయరాజే సింధియా అధ్యక్షతన గొప్ప బహిరంగసభ జరుగుతుంది

ఉపన్యాసకులు :—
శ్రీ అటల్ బిహారి వాజ్‌పాయ్ ఎం.పి.
శ్రీ జగన్నాథరావు జోషి ఎం.పి.
శ్రీ ప్రకాశ్ వీర్‌శాస్త్రి ఎం.పి.
శ్రీ యజ్ఞదత్తశర్మ
సభలో వేల సంఖ్యలో పాల్గొన ప్రార్థన

##

జ్యోతిషం, మంత్రశాస్త్రం

ద్వారా రోగముల పరిహారము మరియు వివాహము, జ్యోతిషం ద్వారా సరిగా చెప్పబడును. వ్యాపారం, ఉద్యోగం, కుటుంబ కలహాలు తొలగిపోవుట, ప్రేమ వివాహాలకు, పితృత్వానికి ఉద్యోగ ప్రోమోషన్ కలిగి మీరు సంతోషముతో మెదలగు వారికి సరైన సలహా పొందండి. స్త్రీలకు ప్రత్యేక సమయము వేళలు ఉ. 8.00 నుండి 12.00వరకు, 4.00 నుండి 8.00 గంటలవరకు సం॥ ప్రతిదినం

ఆర్. శక్తివాలా

జ్యోతిష్య రత్న సేవాసదన్, హైదరాబాద్
ఫోన్ 58487

(Khan & Sons)

కొండంతో ప్రజల వద్దకొచ్చి పలుకుతున్న కాళోజీ

షష్టిపూర్తిసభలో వానమామలై ప్రభృతుల ప్రశంస

వరంగల్, సెప్టెంబర్ 11 (ఆ. వి)

కాళోజీ కవిత్వం వెలుతురు కిరణం వంటిది అదెక్కడా నిలువదు. అయితే అదంతటాదాని వెలుతురును వేడిని ప్రసరిస్తుంది.

కీర్తి పదిలపరిచిన కాళోజీ అందే గిట్టని వారికి, అతిసిన్నిహితమని తుంకు, అందరికి భయమే అయితే ఆయన మనిషిని మత్తపుచుట్టా స్వేచ్ఛ మెండి నిన్నలా మెత్తనైనది. అని సోమవారం వరంగల్‌లో ప్రజాకవి కాళోజీ షష్టిపూర్తి సభను పురస్కరించుకొని ఉస్మానియా విశ్వవిద్యాలయాల తెలుగుశాఖ అధ్యక్షుడు ప్రొఫెసర్ బి. రామరాజు అన్నారు.

మనం లోకులుంటే లోకసంబంధ సమస్యలతో సమతుపుతూ సత్యాన్వేషణగా ఛప్పలేనంత లోకంతో కాలం వెళ్ళబుచ్చుతున్నవాళ్ళం. అపిరమేనాసరే మంచి బద్ధలుకొట్టినట్టు సత్యాన్ని తెలిపి, ప్రేమను బితిని దండించిన ఎడుదలవాడలో గలవాడు అయన అందుకే ఆయనను అలా కీర్తించటంలేదు అని శ్రీ రామరాజు అన్నారు. ఈ సమాజంలో కుళ్ళు ఎంతకంటే అయన కవిత్వం అంత అర్థవాదాన్ను, వేడిగాను సాగుతుందని పేర్కొంటూ ఈ వరంగల్ పట్టణంలో ముగురువ్యక్తులు మహానుభావులు అతివిధి తస్వభావాలుగల సమవయస్కులు ఉన్నారని ఒకరు తమ భాగ్య ఒకరుల భాగ్య మారకుండా మక్కువ సూచిగా వ్యవహరించేవారు రెండవవారు తనభాగును, ఇతరులభాగును రెండిటినీ దృష్టిలో ఉంచుకుంటూ వ్యవహరించే నేర్పుగలవారూ, ఒక మూడవవారకు చెందినవారు తాను నష్టపడుతూ ఇతరుల కోసం పనిచేసేవారు వీరు నిరాడంబరంగాలను ప్రదర్శించి చేసిన సాహసమూర్తులనీ వీరే మనం సన్మానం చేసుకుంటున్న శ్రీకాళోజీ రెండవవారు. దేవులపల్లి రామానుజరావు, పాములపర్తి సదాశివరావుగార్లు అని అయన అన్నారు

మిగతా ఇద్దరికీ రెండు మూడేళ్ళ వ్యవధానంతో ఇలాగే షష్టిపూర్తి జరుగవచ్చునని అయన తెలివారు. ప్రజలమనిషి, ప్రజాకవి అయిన కాళోజీ కథ ఎంతకాలమైనా నిలిచిపోతుందని అయన అన్నారు.

తెలుగువారు నేమన పేర్నన్నంతకాలం కాళోజీ పేరు నిలిచి ఉంటుందని ఆయన కవితలో ఒక్కొక్క పదం వేదతుల్యమైన సూక్తులని ఒక్కచరణంలోను అనవసరమైన మాట ఉనపడదని ఈ సందర్భంగా యువభారతి సంస్థ ప్రచురించిన "నా గొడవ" సంకలనాన్ని ఆవిష్కరిస్తూ అభినవ పోతన శ్రీ రామమామలై పరదాదారి అన్నారు. కాళోజీ స్నేహశీలతను ప్రస్తుతిస్తూ ఎవరికి ఏ చిన్న అవసరం కలిగినా అయన హృదయం స్పందిస్తుందని ఏకీదారగా ఆయన కొడిస్తారని శ్రీ పరదాదారి అన్నారు. కాళోజీ కవితలో ఆర్ద్రత ఉన్నది. అయన హృదయంలో అదే ఉన్నది అందుకే అది సలిలే కవిత. అయనకు వ్యాకరణంగాదు రాసింది కవిత్వం ఎలా అవుతుంది అనే విమర్శకూడా ఉన్నది. అయితే ఇన్ని కర్ణాలు (చెవులు) ను ఆకర్షించకపోతే కవి ఆయన రచనలకుండగా దానిలో వ్యాకర్షణ లేకుంటే ఏమిటి అయన హృదయంలో వారి సౌందర్యకరుణకవితే హృదయాలను కదలిస్తాయనీ. అయన కవితలో కరుణ అర్ద్రత పదాన రసాలుగా ఉంటాయని అందువల్లే అది మహాకవిత అని శ్రీ రామమామలై అభివర్ణించారు

వకీలు వృత్తివదలి అయిన ప్రజల కుతి బాధలనుపొగొట్టడానికి ఈ కవితంతో ప్రజల పక్షాలా పుట్టుకుని నిరంతరం వారి పక్షాన వాదిస్తున్నారని మరి ప్రజల బాధా పూరిత కేసును గెలిపిస్తారోలేదో మాదాంని శ్రీ పరదాదారి ప్రశంసించారు

తెలుగును కి కాలాన్నిగడిగా పట్టుకొని కవిత్వాన్ని నేర్చుతో మలచుకుంటూ వచ్చారు కాళోజి అని శ్రీఖరివేంటి కృష్ణమూర్తి అన్నారు

ఈ సందర్భంలో ప్రచురించిన "జన సర్మ" పత్రిక సంచికను పముల వ్యాసవాని శ్రీ ఫకీర్ ఆవిష్కరించారు యువ కవి బాలగాలు రచించిన అలగు లేఖలు అని కవితా ప్రచురణ శ్రీ కాళోజీ అర్పణం ఇచ్చారు. వివిధ సన్మాన ప్రజాన కాళోజీకి చదువంగా సన్మానం జరిగింది పముల నితాదారు ఫొటో గా పరిశ్రీచిత్రరాయణ కాళోజీతెలవర్డ బి రాన్సి పముల కళాకారుడు శ్రీ కె రాజయ్య మరొక చిత్రాన్ని కాళోజీకి సమర్పించారు

తొలుత సభపూర్వ అహ్వానసంఘం అధ్యక్షుడు శ్రీ వి గోవిందరావు స్వాగతం పలికారు మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీ చెరుకుకాంతయ్యసభకుఅధ్యక్షతవహించారు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాట కాలంలో కాళోజీ పాత్ర కృత్యాలను అభివర్ణించారు.

శ్రీయుతులు వి విశ్వనాథం, జి నారాయణస్వామి హన్మంతరావు, ఎమ్ ఎస్ ఆచార్య ప్రభృతులు పసంగించారు. తన యథా రీతిలో శ్రీ కాళోజీ తమ సన్మానానికి సమాధానంగా సుదీర్ఘ ఉపన్యాసం చేసారు. ఆహ్వానసంఘం కన్వీనర్ శ్రీ పేర్వారం జగన్నాథం కృతజ్ఞతలు తెలిపారు.

ఆదాయంపన్నుశాఖకు మంత్రి గణేష్ లేఖ

న్యూఢిల్లీ సెప్టెంబర్ 11 (పిటిఐ)

పన్నులు ఎగవేసేవారు గుర్తించడం దాచిపెట్టిన వారిని శిక్షించడానికి సర్వ విధాల చర్యలు గైకొనాలని ఆదాయం పన్నులశాఖను కేంద్ర ఆర్థికమంత్రిత్వశాఖ ఆదేశించింది.

ఉత్పత్తి తగ్గించేవారు, బ్లాక్ మార్కెట్ అక్రమార్జనలు, దేశేలరని ఒక కంటకని పెట్టి ఉండాలని, దాడులు జరపడంపై ఎక్కువ శ్రద్ధ వహించాలని ఆదాయం పన్ను కమిషనరకు సూచించారు ఆర్థికశాఖ సహాయ మంత్రి శ్రీ కె ఆర్. గణేశ్ లేఖలో పన్నులు ఎగవేయడానికి తక్కువ విలువకు ఆస్తులు కొనుగోలు చేసినట్టు చూపిన సందర్భాలలో ఆ ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని కూడా మంత్రి సూచించారు

పాలకా సంబంధమైన చిక్కులు, సమస్యలు ఎదురుకాకుండాచూసి ఈ గుప్త ధనం వెలికితీసే ఉద్యమం విజయవంతం కావడానికి ఆదాయపన్నుశాఖ అధికారులు తమ తలసుకోవడానికి మంత్రి స్వయంగా పర్యటనలు జరపాలని నిర్ణయించారు.

నిర్ణీత సమస్యలపై ఇతర పక్షాలతో కలసి ఆందోళనకు సిద్ధమే

సోషలిస్టు నాయకునికి సి రాజేశ్వరరావు లేఖ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11 (పి.టి.ఐ)

నిర్దిష్టమైన సమస్యలపై పతిపక్షాలతో కలసి ఉద్యమాలు, ఆందోళనలు సాగించడానికి వీలైనచోటల్లా కమ్యూనిస్టుపార్టీ సిద్ధమేనని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. రాజేశ్వరరావు తెలిపారు

సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సురేంద్రమోహన్‌కు వ్రాసిన ఒక లేఖలో శ్రీ రాజేశ్వరరావు ఈ సమస్యలపై సంయుక్తంగా ఆందోళనలు జరపడానికి చొరవ తీసుకోవలసిందిగా అంశాలపై ఏకాభిప్రాయం ఉండాలనే నిర్బంధం లేదు అని వ్రాశారు.

ఈ సంయుక్త ఉద్యమాల ఫలితంగా వామపక్షపార్టీలమధ్య సాన్నిహిత్యం పెరగవచ్చునని సమస్యలను నిష్పాక్షికంగా పరిశీలించడం జరిగినట్టయితే ఉమ్మడిగా, ప్రజాస్వామ్యశక్తుల ఐక్యతను సాధించడం కూడా సులభమని అయన అన్నారు.

జామపక్ష పత్యామ్నాయక కృషి దూహించడానికి విధి పార్టీలతో సోషలిస్టుపార్టీ ప్రారంభించిన సంప్రదింపులకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలలో శ్రీ రాజేశ్వరరావు వ్రాసిన లేఖ ఒకభాగం.

కేంద్ర, రాష్ట్ర మంత్రుల ఆస్తుల గురించి ఏటా ప్రకటనలు అవసరం

తారకేశ్వరీసిన్హా సూచన

బొంబాయి, సెప్టెంబర్ 11 (పిటిఐ)

కేంద్ర రాష్ట్ర మంత్రులందరూ తమ ఆస్తులను గురించిన వివరాలు ప్రతి సంవత్సరం రాష్ట్రపతికి, ఆయా రాష్ట్రాల గవర్నర్లకు తెలుపుతుండాలని కాంగ్రెస్ ప్రముఖులలో ఒకరైన శ్రీమతి తారకేశ్వరీసిన్హా విన్న ఇక్కడ సూచించారు

అన్ని రాజకీయ పార్టీల ఆదాయవ్యయం లెక్కలను ఏటా ఆడిట్ చేయాలని శ్రీమతి సిన్హా అన్నారు

మంత్రులకు ప్రత్యేకంగా విమానయాన సదుపాయాలు, వారి ఇళ్ళలో వర్చువరి ఏర్పాటుకు మంజూరును నిలిపివేయాలని ఆమె సూచించారు.

మంత్రులకు ఒక్కటికన్నా మించి టెలిఫోను ఉండరాదని ఆమె అన్నారు

ఉపఖండంలో పరిస్థితి మెరుగుదలకు భారత ప్రభుత్వ చర్యలు దోహదం

సోవియట్ నాయకులకు సచ్చుచెప్పినట్టు స్వరణ్ సింగ్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11 (పి.టి.ఐ.)

భారత దేశం గైకొన్న నిర్దిష్ట చర్యల వల్ల ఉపఖండంలో పరిస్థితి మెరుగుదలకు దోహదం జరిగినట్టు విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ సోవియట్ పరిపాలనకు సవివరంగా వివరించారు.

మాస్కోలో మూడు రోజులు గడిపివచ్చిన శ్రీ స్వరణ్ సింగ్ తిరిగి విమానాశ్రయంలో విలేకరులతో మాటాడుతూ పై విధంగా అన్నారు సోవియట్ కమ్యూనిస్టుపార్టి అధినేత బ్రెజ్నేవ్ విదేశాంగ మంత్రి గ్రోమికోతో జరిపిన సమస్యలపై గల చర్చల ద్వారా సమకూడిన ఫలితాలను అయన పూర్తిగా సంతృప్తిపరిచే విధంగా వివరించారు

ఆసియా, యూరప్ ఉపఖండాలు పరిస్థితిపై తమ చర్చలలో సింహావలోకనం జేసినట్లు అయన పేర్కొన్నారు

సిమా ఒప్పందాన్ని ఉల్లంఘించి అమలు జరపవలసి భారత ఉప ఖండంలో సుస్థిర శాంతి, సుస్థిరాల మెరుగుదలకు దోహదం చేయగలదని సమీక్షించినట్లు అయన పేర్కొన్నారు

బ్రెజ్నేవ్‌తో 60 నిముషాలపాటు గ్రోమికోతో 5 గంటలపాటు రెండు సమావేశాలలోను, ఆర్థిక రంగంలో పరస్పర సహాయం అభివృద్ధి రీతి గురించి ఉభయ పక్షాలు సంతృప్తి వ్యక్తమైనట్లు అయన పేర్కొన్నారు.

ఈ సందర్భాలను మరింతగా పటిష్టం చేయడంకోసం భారత, సోవియట్ ఉమ్మడి కమిషన్ తదనంతరం 17న మాస్కోలో సమావేశం కాగలదని అయన అన్నారు

సోవియట్ నాయకులతో తమ సమావేశాలు అత్యంతస్నేహపూర్వకంగా సాగాయని పూర్వకి వాతావరణంలో జరిగినవని ఉభయదేశాల మధ్యగల సన్నిహిత, స్నేహ సంబంధాలు వ్యక్తమైనవని అయన అన్నారు

ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభలో చర్చకు రానున్న నివిధాంశాలను తాము చర్చించినట్లు అయన పేర్కొన్నారు

సె పసి పార్టీలకు ప్రతిపత్తిని రక్షించాలని, ఐయక్యదేశాల సెనిక శక్తిన్ని అంతమొందించడం అవసరమని అయన అన్నారు

యూరప్‌లో ఉద్రిక్త తొలిగి సర్వత్రా ఏర్పడడంపట్ల సంతృప్తి ఈ చర్చలో వ్యక్తమైనది

సంగీత శాస్త్ర గ్రంథాల ఆవిష్కరణ

ఆంధ్రభూమి వార్త

హైదరాబాద్, సెప్టెంబర్ 11

ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక అకాడెమీ పచురించిన "సంగీత సిద్ధాంతయ పరిభాషా దేవ సంపుటం" "తాళదీపిక" అనే రెండు గ్రంథాలను డాక్టర్ బి గోపాలకృష్ణ ఆవిష్కరించారు ఇంతటి అపూర్వమైన సంగీత శాస్త్ర గ్రంథాలను పచురిస్తున్నందుకు అయన అభినందించారు

సభకు అధ్యక్షత వహించిన విద్యాశాఖ మంత్రి ఎమ్ వి కృష్ణారావు మాట్లాడుతూ ప్రపంచ తెలుగు మహాసభలకు సమన్వయపరచే రీతిలో రామప్ప శుంచిపూడి వద్ద రెండు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్టు పకటించారు

తెలుగువారి పాచీన నాట్య సంప్రదాయాలను పునరుద్ధరిస్తున్న శ్రీ నటరాజరామకృష్ణను మంత్రి ప్రశంసించారు

ఆకాశవాణి హైదరాబాద్‌కు చెందిన శ్రీ పాలగుమ్మి విశ్వనాథం పసంగించారు

శ్రీ నటరాజ రామకృష్ణ పసంగిస్తూ సంగీతంలో వివిధ రీతి పరిణతిని వివరించారు

కాశ్మీర్ అసెంబ్లీని రద్దుచేయాలని అబ్దుల్లా పునరుద్ఘాటన

శ్రీనగర్, సెప్టెంబర్ 11 (పిటిఐ)

పస్తుతంగాను కేంద్రపాయకత్వంలో జరుగుతున్న చర్చలద్వారా కాశ్మీర్ సమస్యకు అనిర్వచనీయ పరిష్కారంలో అంతర్భాగంగా రాష్ట్రఅసెంబ్లీని రద్దుచేయాలని షేక్ అబ్దుల్లా నిన్న తిరిగి పునరుద్ఘాటించారు

ఇక్కడికి 39 కిలో మీటరు దూరంలోని దాదాపారివద్ద ఇమ్మాండ్ సమీప బహిరంగ సభలో ప్రసంగిస్తూ. "నిజంగా ప్రజలకు ప్రాతినిధ్యం వహించేసంస్థ"ను నెలకొల్పడానికి "న్యాయంగా, స్వేచ్ఛగా" ఎన్నికలు జరపాలని అయన అన్నారు.

అలీగఢ్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా బయటివ్యక్తినియామకం

ముస్లింలీగ్ నాయకుని హర్షం

హైదరాబాదు సెప్టెంబర్ 11 (పిటిఐ)

అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా డాక్టర్ ఎ ఎం ఖురోషీ అనే మతంపట్ల ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ అధ్యక్షుడు శ్రీ కె బాహిం సులేమాన్ సేఠ్ విన్న "ఆనందం వ్యక్తంచేసారు

యూనివర్సిటికి చెందని బయటి వ్యక్తి అయిన డాక్టర్ ఖురోషీ పంటి ముస్లిం పముఖుని నియామకంవల్ల "అంతర్గత వివాదాలను పరిష్కరించవచ్చు"నని అయన అభిప్రాయపడారు.

పాకిస్తాన్‌కు సైనిక సమాచారం అందజేసిన ఏడుగురికి జైలుశిక్ష

కలకత్తా సెప్టెంబర్ 11 (పిటిఐ)

1967 నుండి 1970వ సంవత్సరం వరకు పాకిస్తాన్‌గూఢచారులకు మన సైనిక సమాచారాన్ని చేరవేసారు పట్టుబడిన ఆరుగురు భారతీయులకు, ఒక పాకిస్తాన్ జాతీయునికి కఠినకారాగార శిక్ష విధించారు.

వీరు ఐదు నుండి 18 సంవత్సరాల వరకు కారాగార శిక్ష అనుభవిస్తారు

మరో ఇద్దరు భారతీయులను నిర్దోషులని విడుదల చేశారు. అ పూనర్గా మూడవ పాకిస్తాన్ జాతీయునిమాత్రం న్యాయమూర్తి విడుదల చేసారు.

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ చట్టం 1956 ననుసరించి స్థాపించబడినది
హైదరాబాద్ డివిజనల్ ఆఫీసు

శ్రీ ఎం. గోపాలకృష్ణ తాతుబాయి, పారి నగర రెసిడెన్సీ తిలక్ తాలూకా, హైదరాబాద్‌లో వారి జీవితంపై మాకు ఇచ్చిన నెం. 74173282 పాలసీ 7-216844 పాలసీకి పోయినదని తెలియచేసి చదివి, మరితెలుపుచు ఒక కాపీలోగా అక్షేపణ లేమియు నాకు చెందియుండ డూప్లికేట్ పాలసీ ఇవ్వబడును

సం/- కె. వి. వై శాస్త్రి
పదేశం డివిజనల్ మేనేజర్
హైదరాబాద్
తేది 12.9.1974

(అర్.6644)

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ చట్టం 1956 ననుసరించి స్థాపించబడినది
హైదరాబాద్ డివిజనల్ ఆఫీసు

శ్రీ సూడు. ఇ నరసింహారావు తీసికొని ఎల్ ఐ సి ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాచే ఇచ్చబడిన నెం. 12896626 మరియు 12896626 జీవితబీమా పాలసీలు పోయినవని తెలియచేస్తూ తిరిగి పనిచేయుచుండి ఒక వారంలోగా అక్షేపణ లేమియు నాకు చెందియుండ డూప్లికేట్ పాలసీ ఇవ్వబడును

సం/- కె. వి. వై శాస్త్రి
డివిజనల్ మేనేజర్
పదేశం హైదరాబాద్
తేది 12.9.1974

(అర్—6645)

సంప్రదించండి 150 సంవత్సరాలు
డాక్టర్ మోలీక్ ఆర్ ఎమ్ పి
ఎలిమెంట్ అన్నివిధములైన ఎలిపెరతలకు సమగ్రంగాను ప్రత్యేకంగాను నయం చేయగల వివిధ వైద్య వృత్తి 150 సంవత్సరాల నుండి వీరి వంశపారంపర్యమైన మరువకండి
సంప్రదించుటకు ఉదయం 9.00 నుండి 1.00 గంటల సాయంత్రం 5.00 నుండి 8.00 గంటలు
హైదరాబాద్ డిస్పెన్సరీ ఫోన్: 61401
నుండి ఆశ్రమ, వింత జీవితానికి పత్రిక, నారాయణగూడ, హైదరాబాద్-29

చిరునామా మార్పు

హైదరాబాదులో వింత !

మీ భవిష్యత్తు గూర్చి తెలుసుకోవాలంటే వెంటనే వచ్చి కలుసుకోండి. ప్రజల కోరికపై క్వీన్ ఆఫ్ ఆస్ట్రోపామిస్ట్ జె ఎస్. రూపశ్రీ మరియు డాక్టర్ నైవామహా వుద్దీన్ గారు మీ బసను 1974 సెప్టెంబరు 2వ తేదీ నుండి 28వ తేదీవరకు పొడిగిస్తున్నారు రూపశ్రీగారు చెప్పినవి చెప్పినదే జరుగుతాయి మరి దానులో ఎంతో మేలు ఒక నొందిన విధి పనులు పారిద్వారాలద్ద, రూమ్ 8, ఇస్పామియాలఖార్, హైదరాబాదు-27లో అనదేస్తున్నారు ఫోన్ నెం: 56711

జె. ఎస్. రూపశ్రీ, తమిళ సినీనటుడు ఎం ఆర్. రాధా హస్త ముద్రికం చూస్తున్నట్టి దృశ్యం.

(అర్.6545)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రజాపనుల రహదార్లు మరియు భవనముల శాఖ

ఈ దిగువ పేర్కొనబడిన పనులకు లంపసమ్ కాంట్రాక్టు పద్ధతిపై సూపరింటెండింగ్ ఇంజనీర్ హైదరాబాదు రహదారి మరియు భవనములు రూరల్ సర్కిల్ వారిచే టెండర్లు పిలవబడినవి అర్హత కలిగిన కాంట్రాక్టర్లనుండి మరియు పేరుపొందిన కాంట్రాక్టు లంపోలవద్ద నుండి తేది 18.10.74 సాయంత్రం 3 గంటల వరకు టెండర్లు తీసుకొనబడి, అదే రోజు సాయంత్రం 3 గంటలకు తెరవబడును

క్ర. సం.	పని పేరు	పనిని పూర్తి చేయవలసిన కాలపరిమితి	టెండర్ ఫారం వెల	ఇ.ఎం.డి.	టెండర్ ఫారం అమ్మే చివరి తేదీ
1.	ఎన్ ఆర్ టూ ఆర్ రోడ్డు నుండి ఇందిరాపురి రోడ్డు వరకు 6 కి.మీ. నుండి 6 కి.మీ. + 43 మీ వరకు అదిలాబాద్ జిల్లా	270 రోజులు	50-00	30-00	18-10-74

పైన పేర్కొనబడిన పనులకు టెండర్ ఫారంలను సూపరింటెండింగ్ ఇంజనీర్ హైదరాబాదు రహదారి మరియు భవనములు రూరల్ సర్కిల్ వారి కార్యాలయమునకు పంపగలరు పైన పేర్కొనబడిన పనులకు తేది 10.10.74 నాడు ఆఫీస్ పనివేళలు కార్యాలయందు పొందవచ్చును

సూపరింటెండింగ్ ఇంజనీర్‌గారు ఏ కారణము తెల్పకయే ఏ టెండరును గాని తిరస్కరించు అధికారము కలిగియున్నారు

ఎట్టి పరిస్థితులలోను టెండరు పత్రముల కొరకు ఇచ్చిన రుసుము తిరిగి ఇవ్వబడదు.

యస్ చెన్నారెడ్డి
అసిస్టెంట్ సూపరింటెండింగ్
ఇంజనీర్ హైదరాబాద్
రహదారు మరియు భవనములు
రూరల్ సర్కిల్ హైదరాబాద్-500001,
ఆం ప

DIPR T-523/74

Printed by K. K. Parthasarathy B.A., for the Proprietors of the Andhra Bhoomi Limited Press 16, Saroji Devi Road, Secunderabad. Managing Editor and Publisher K. K. Narasaiah M.B.E. Editor: Gora Sastry.

జ్యోతిషం, మంత్రశాస్త్రం

ద్వారా రోగముల పరిహారము మరియు వివాహము, జ్యోతిషం ద్వారా సరిగా చెప్పబడును. వ్యాపారం, ఉద్యోగం, కుటుంబ కలహాలు తొలగిపోవుట, ప్రేమ వివాహాలకు, పితృత్వానికి ఉద్యోగ ప్రోమోషన్ కలిగి మీరు సంతోషముతో మెదలగు వారికి సరైన సలహా పొందండి. స్త్రీలకు ప్రత్యేక సమయము వేళలు ఉ. 8.00 నుండి 12.00వరకు, 4.00 నుండి 8.00 గంటలవరకు సం॥ ప్రతిదినం

ఆర్. శక్తివాలా

జ్యోతిష్య రత్న సేవాసదన్, హైదరాబాద్
ఫోన్ 58487

(Khan & Sons)

రెండరు ప్రకటన

దిగువ తెల్పిన పనికి టెండరును తెరవే తేదీనా 9.9.74వ తేదీ నుండి 26.9.74వ తేదీ వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు హైదరాబాద్ సెంట్రల్ పబ్లిక్ డివిజన్ హైదరాబాద్-39 ఇంటి నెం. 8-4-650, వజీర్ మంజిల్ గారు పొడిగిస్తున్నారు

పని పేరు:- హైదరాబాద్‌లో సి ఆర్ పి ఎఫ్ గ్రూప్ సెంటర్ నిర్మాణం ఫేజ్ I ఎఫ్ హెచ్:- 6 బ్లాక్‌తో 120మందికి బ్యారక్స్ (2 సోర్డర్ 2 నం మిగిలిన పని

అంచనా విలువ:- రు 6,65,890-00
బిడ్డింగ్ ఫీస్:- రు 6,14,996-00
డబ్బు/ఎస్ఎండ్ ఎస్/బ:- రు 50,694-00
తరావతు పేజు:- రు 18,814-00

టెండరను ఈ కార్యాలయము నుండి పనిచేయుదినాలలో సాయం తం 5 గంటల వరకు టెండరుఫారాలఖరీదు రు 15.45లు తెలింది. (భాపసు ఇవ్వబడదు. హైదరాబాదు.

తేదీ 7.9.1974

టెండరు ప్రకటన

ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.
ఉదికేశ్వర్ హైకోర్టులో
ఒరిజినల్ జూరిస్ డిక్షన్
కంపెనీల 1956వ చట్టం వివయంలోను
మరియు
ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ విషయంలోను
కంపెనీ పిటిషన్ నెం. 6 ఆఫ్ 1974
ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ — పిటిషనర్

పిటిషన్ నోటీసు

కంపెనీల 1956వ చట్టం సెక్షన్ 17 ననుసరించి కంపెనీ అసోసియేషన్ మెమొరాండం మార్పును భాయంచేసూ 1964 ఆగస్టు 20వ తేదీన టాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాచే ఒక పిటిషన్‌దాఖలు చేయబడినది. మరియు సదరు పిటిషను 1974 అక్టోబరు 11వ తేదీన కంపెనీ జడ్జి సమక్షంలో విచారణకు నిర్ణయించబడినది. పై పిటిషన్‌ను సమర్థించేవారు లేదా వ్యతిరేకించేవారు తమపేరు మరియు చిరునామాతో తమ లేదా వారి అడ్వొకేట్ చేతులతో తమ అభిప్రాయాన్ని పిటిషనర్ అడ్వొకేట్‌కు పిటిషన్ విచారణకు నిర్ణయింపబడిన తేదికి రెండురోజులముందుగా అందచేయాలనీ మరియు అట్టి నోటీసు పైన తాము పిటిషనును ఎక్కడ వ్యతిరేకిస్తున్నదీ, పిటిషను ఏ ఉద్దేశం వ్యతిరేకిస్తున్నదీ వగైరా వివరాలను పొందుపర్చాలి ఏ వ్యక్తి అయినా పిటిషను కాపీ కావాలని కోరుకుంటే అట్టి కాపీ కర్చిత చార్జీలను చెల్లించి పొందవచ్చును

సం/- ఎ కృష్ణమూర్తి
పిటిషనర్ అడ్వొకేట్
1-10-45, ఆబిడ్స్ రోడ్
హైదరాబాదు-20
తేది 7.8.1974

జిల్లా పరిషత్, హైదరాబాదు

ప్రకటన

19.8.1974వ తేదీ నాటి ఈనాడు పత్రికలో జిల్లా పరిషత్ హైదరాబాదు వారి పకటనకు మారుగా పనిచేయ నలుగురు ఉద్యోగులకు దరఖాస్తులేసినవి అర్హతగలిగిన అభ్యర్థులందరికి ఎన్నికల కమిటీ సమక్షంలో వ్యక్తిగత ఇంటర్వ్యూకు హాజరు కావటానికి ఇంటర్వ్యూ తేదీ, సమయం, మరియు ప్రదేశమును గూర్చి వివరాలను వారికి పిడిగా పోస్టు ద్వారా పంపబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది

పి మన్మథ కవన్
సెక్రటరీ
జిల్లా పరిషత్, హైదరాబాదు జిల్లా

ఆకాశవాణి

శుక్రవారం
13-9-1974

హైదరాబాద్-ఎ

ప్రసారము 1

ఉ॥ 6-00 సుప్రభాతం 6-10 మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6-02 భక్తిరంజని 6-40 మా కుటుంబం 7-00 వార్తలు 7-10 లలిత సంగీతం 7-20 పల్లవి పువ్వులు 7-30 చిత్రసీమ 7-50 రేడియో కళాకారుల 8-10 సుగం సంగీత 8-25 పిల్లలగానం 8-00 అంతోని మాట్యూస్ సయిలెన్స్ 9-30 పసారం సమాప్తి

ప్రసారము 2

మ॥ 1-45 లాస్య సంగీత 2-00 అ. తోపి మాట్యూస్ సయిలెన్స్ 2-20 పిల్లలగానం 2-30 పుష్పగీత 2-02 ప్రసారం సమాప్తి

ప్రసారము 3

సా॥ యువవాణి 5-30 కర్ణాటకసంగీత 5-45 ఉర్దూకార్యక్రమం 6-10 పాశ్చాత్య సంగీతం 6-40 చైతన్య సవంతి 7-05 లలిత సంగీతం 7-20 అల్పవల్లి 8-05 మరాఠీ కార్యక్రమము 8-36 సుగం సంగీత 9-00 అంతోని మాట్యూస్: సయిలెన్స్ 9-30 నెరంగ్ (తర్వాత కార్యక్రమం) 10-30 ప్రసార సమాప్తి

బీహార్ వ్యవస్థాకాంగ్రెస్ శాసన సభ్యులు త్వరలో రాజీనామా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11 (పిటిఐ)

బీహార్ అసెంబ్లీలో వ్యవస్థాకాంగ్రెస్ సభ్యులు వచ్చే కొద్ది రోజులలో రాజీనామా చేస్తారని వారి అధ్యక్షుడు శ్రీ అశోక్ మహతా నిన్న ఇక్కడ పకటించారు.

బీహార్ శాసన సభ్యులతో సమావేశం సంతకం అయిన ఈ విషయం చెప్పారు.

వాటర్ గేటుతో సంబంధం కలవారందరికి క్షమాభిక్ష

ప్రెసిడెంట్ ఫోర్డ్ యోచిస్తున్న సూచన

వాషింగ్టన్, సెప్టెంబర్ 11 (రాయిటర్)

వాటర్‌గేట్ దుర్మంతంతో సంబంధం ఉన్న వ్యక్తులందరికి క్షమాభిక్ష పసాదించే విషయం అధ్యక్షుడు జెరాల్ ఫోర్డ్ ఆలోచిస్తున్నారని అయన సతీమణి బారదర్శి జాన్‌హూపెన్ పకటించారు.

అయితే ఈ విషయంలో తొందరపాటు లేదనుకుంటే అయన పతికలవారిని హెచ్చరించారు. ఇంకే వివరాలు చెప్పడానికి అయన నిరాకరించారు.

వాటర్‌గేట్ కేసులో ఇంతవరకు నిక్సన్‌కు సన్నిహిత సహాయకులుగా పని చేసిన 28 మందిని దోషులుగా నిర్ధయించడం జరిగింది

జూరీ లరసన

అధ్యక్షుడు ఫోర్డ్ మాజీ అధ్యక్షుడు నిక్సన్‌కు క్షమాభిక్ష పసాదించడం వాటర్‌గేట్ కేసును పరిశీలిస్తున్న జూరీసభ్యులకు కోపం తప్పించింది నిక్సన్ దోషి అని నిరూపించడానికి తోడ్పడే సాక్ష్యాలాలను కొన్నిటినైనా బయట పెడదామా అని వారు ఆలోచిస్తున్నారు.

ఇంతవరకు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు కాని తాము సేకరించిన సాక్ష్యంపై జూరీ ఒక ప్రత్యేక నివేదికను పకటించే మంచిదనే ఆలోచన ఉన్నది

గడచిన మార్చిలో ఈజూరీయే 190 పేజీలతో నిక్సన్‌తోడా వాటర్‌గేట్ కుట్రతో సంబంధం ఉన్నదని నిర్ధయించినది.

భారత-పాక్ చర్చలు రేపు ప్రారంభం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11 (పిటిఐ)

భారత-పాకిస్తాన్ దేశాల మధ్య గురువారం ఇస్లామాబాద్‌లో పారంభమయ్యే అధికారుల స్థాయిలో చర్చలలో "ఇబ్బందులు ఎదురుకాని అంశాలు" చర్చకు రాగలవని రేడియో పాకిస్తాన్ పసారం చేసినది.

చర్చలు ఎన్నికోలలు జరిగేటి